MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 66 | ఆదివారం 17 మే 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# పర్యాటకం.. ఏపీ పురోగతి

రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చేలా రోడ్ మ్యాప్

జగన్నతోట ప్రభల ఉత్సవంతో వెల్లివిరిసిన సాంస్కృతిక శోభ

ఏపీ పర్యాటకానికి నీతి ఆయోగ్ కితాబు




**(అంకుశం, అమరావతి, మే 17):**

పర్యాటకరంగంలో ఆంధ్రప్రదేశ్ ఎంతో పురోగతి సాధిస్తోంది. భవిష్యత్తులో మరింత పర్యాటక శోభ కల్గించేలా, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి జరిగేలా ప్రభుత్వం రోడ్ మ్యాప్‌ను తయారు చేసింది. టూరిజం అభివద్ధితో రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేలా... యువతకు ఉద్యోగ--ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా పక్కా ప్రణాళికతో టూరిజం శాఖ వ్యవహరిస్తోంది. అన్ని ఇజంలు పక్కకు పోతాయని... టూరిజమే మిగులుతుందనే మాటను వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతూ ఉంటారు. ఇదే థియరితో పర్యాటకాభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇదే సమయంలో పవన్ కళ్యాణ్ టూరిజం అభివద్ధికి విలువైన సలహాలు ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలోనూ అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు... ఆధ్యాత్మిక కేంద్రాలు... దేవాలయాలు ఉన్నాయి. వీటిని ఇంటిగ్రేట్ చేయడం.. ప్రాచుర్యం కల్పించడం.. ఆయా ప్రాంతాల్లో అభివద్ధికి చర్యలు తీసుకోవడంతో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ సంస్థలు ముందుకు వస్తున్నాయి. అందర్నీ ఆకట్టుకునేలా టూరిజం పాలసీ 2024--29ని ప్రభుత్వం రూపొందించారు. రాబోయే ఐదేళ్ల కాలానికి స్పష్టమైన రోడ్ మ్యాప్‌తో సరికొత్త పర్యాటక విధానాన్ని కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో పెట్టుబడులను ఆకర్షించడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యం. దీంతోపాటు... పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించి.. ఇన్వెస్టర్లకు క్యాపిటల్ సబ్సిడీలు, ఎ ఖీ రీయింబర్స్‌మెంట్, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలను అందించేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. దేశంలో తొలిసారిగా టూరిజం ల్యాండ్ అలాట్‌మెంట్ పాలసీ 2025ను ప్రవేశపెట్టి పారదర్శక పద్ధతిలో భూ కేటాయింపులు చేస్తూ భారీ పెట్టుబడులకు మార్గం సుగమం చేశారు. అదే విధంగా క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే, బి--బి (ఆ--ఆ) విధానాల ద్వారా పర్యాటక రంగాన్ని - మిగతా 2లో

# ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను అందిపుచ్చుకోవాలి

-- దేశంలో తొలి క్వాంటం--సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం

-- వాట ద్వారా ఏపీ విద్యార్థులు, పరిశోధకులకు సరికొత్త అవకాశాలు



(అంకుశం, అమరావతి, మే 17):

ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు, యువ ఆవిష్కర్తలు భాగస్వాములు కావడానికి క్వాంటం సరికొత్త అవకాశాలను కల్పిస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచ టెలి కమ్యూనికేషన్--ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆదివారం సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందించారు. సీ డాట్--అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఎస్ఆర్ఎం అమరావతిలో టెస్ట్ బెడ్ ఏర్పాటుకు పని చేస్తున్న వారికి సీఎం అభినందనలు తెలిపారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి కేంద్ర బిందువు కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆదివారం ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం. సురక్షితమైన సమాచార మార్పిడి, విశ్వసనీయమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు, సైబర్ రెసిలియన్స్ అనేవి దేశాల భవిష్యత్తుకు ఎంత కీలకమో అనే అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలి. టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్, క్వాంటం, ఐటీ రంగాల్లో అమరావతి కేంద్రంగా అభివద్ధి జరుగుతోంది.

ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభోత్సవం తర్వాత ఆయా రంగాల్లో కీలక అడుగులు పడుతున్నాయి. కమ్యూనికేషన్స్, సైబర్ స్పేస్ కోసం దేశంలోనే మొట్టమొదటి క్వాంటం--సెక్యూర్ కమ్యునికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన ఇ--ఈఖీ, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో ఈ టెస్ట్ బెడ్ ఏర్పాటు చేస్తోంది. క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఫోటోనిక్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీస్, సురక్షిత నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలు, నెక్స్ట--జనరేషన్ సైబర్ రక్షణ పరిష్కారాల పరిశోధన, పరీక్షలకు ఈ టెస్ట్ బెడ్ ఎంతగానో తోడ్పడుతుంది. ఈ తరహాలో టెస్ట్ బెడ్ ల ఏర్పాటుతో మేక్ ఇన్ ఇండియా సాంకేతికతలు, సురక్షితమైన డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో అమరావతికి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. ఫ్రంటియర్ టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ మాన్యుఫ్యాక్చరింగ్, డీప్--టెక్ ఆవిష్కరణలకు అమరావతి ప్రముఖ కార్యస్థానంగా ఆవిర్భవిస్తుంది. క్వాంటం--సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ ఏర్పాటులో భాగస్వాములయ్యే సంస్థలకు, శాస్త్రవేత్తలకు, పరిశోధకులకు, అధ్యాపకులకు, ఆవిష్కర్తలకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జర్నలిస్టులకు పిల్లలకు
# ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ


మే నెల25 వ తారీఖు లోపు జర్నలిస్టు పిల్లలు దరఖాస్తు చేసుకోవాలి

అనంతపురం ప్రెస్ క్లబ్ లో కార్యక్రమం

అనంతపురం జిల్లా లోని చదువుతున్న జర్నలిస్టుల పిల్లలందరూ పంపిణీ చేస్తాం

మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్

APWJU
ANDHRA PRADESH WORIKING JOURNLIST UNION



**అంకుశం న్యూస్ అనంతపురం మే 17**

అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయాలనిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్ణయించడమైనదని అనంతపురం జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఒకటవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న జర్నలిస్టు పిల్లలందరికీ ఉచితంగా నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు వర్కింగ్ జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు వారి పిల్లలకుఉచితంగా జర్నలిస్టు పిల్లలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేయాలని నిర్ణయించడమైనదని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్ట్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి తెలిపారు వర్కింగ్ జర్నలిస్టులకు నేరుగా సంక్షేమ అందించాలని వారి కుటుంబాలకు ఏదో విధంగా మేలు చేయాలన్న లక్ష్యంతోజర్నలిస్టుల పిల్లలు లను చదివించడం ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడం వల్ల ప్రైవేట్ స్కూళ్లలో చదివించడం చాలా ఇబ్బందిగా ఉంటుందని అటువంటి వారికి కొంతైనా సహాయం చేయాలన్నదే లక్ష్యంతో ఉచితంగా నోట్ పుస్తకాలు బుక్కులను పంపిణీ చేయడం జరుగుతున్నదని అందరూ ఉపయోగించుకోవాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు అనంతపురం జిల్లాలోని గుంతకల్ గుత్తి రాయదుర్గం కళ్యాణ్ దుర్గం ఉరవకొండ తాడిపత్రి రాప్తాడు సింగనమల అన్ని మండలాల్లో ఉన్నటువంటి జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు అందరూ - మిగతా 2లో

# 11శతాబ్దం నాటి చోళ వారసత్వ సంపద తిరిగి భారత్‌కు

భారతదేశం అద్భుత దౌత్య, సాంస్కృతిక విజయాన్ని సాధించింది. 11వ శతాబ్దానికి చెందిన చారిత్రక 'చోళ రాగి ఫలకాలను' నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు విజయవంతంగా తిరిగి తీసుకురానుంది. భారత ప్రధాని నరేంద్ర మోదీ, డచ్ ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్ సమక్షంలో శనివారం జరిగిన ఒక ఉన్నత స్థాయి కార్యక్రమంలో ఈ కళాఖండాలను అధికారికంగా తిరిగి అప్పగించారు. ఈ క్రమంలోనే నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ప్రధాని మోదీ కృతజ్ఞతలు తెలిపారు. 19వ శతాబ్దం మధ్యకాలం నుంచి ఈ అసాధారణమైన రాగి ఫలకాలను జాగ్రత్తగా భద్రపరిచిన లైడెన్ విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత్-నెదర్లాండ్స్ మధ్య బలపడుతున్న వ్యూహాత్మక, సాంస్కృతిక సంబంధాలకు ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలిచింది.

మరోవైపు వారసత్వ సంపదను తిరిగి పొందడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ ఆనందం వ్యక్తం చేశారు. "ప్రతి భారతీయుడికి ఇది ఒక ఆనందకరమైన క్షణం! 11వ శతాబ్దానికి చెందిన చోళుల రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి భారతదేశానికి తిరిగి రానున్నాయి. ప్రధానమంత్రి రాబ్ జెట్టెన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేను పాల్గొన్నాను. చోళుల రాగి ఫలకాల్లో 21 పెద్ద ఫలకాలు, 3 చిన్న ఫలకాలు ఉన్నాయి. వీటిపై ఎక్కువగా ప్రపంచంలోని అత్యంత అందమైన భాషల్లో ఒకటైన తమిళంలోని రచనలు ఉన్నాయి. ఇవి రాజేంద్ర చోళుడు × తన పూర్వీకులు తండ్రి, మొదటి రాజరాజ చక్రవర్తి చేసిన మౌఖిక వాగ్దానాన్ని అధికారికంగా నెరవేర్చడానికి సంబంధించినవి. అవి చోళుల గొప్పతనాన్ని కూడా చాటిచెబుతాయి. భారతదేశంలో చోళులు, వారి సంస్కృతి, సముద్రయాన పరాక్రమం పట్ల ఎంతో గర్వపడుతున్నాం" అని ప్రధాని మోదీ అన్నారు.



ఇవి నెదర్లాండ్స్‌లో లైడెన్ ఫలకాలుగా, భారతదేశంలో అనైమంగళం రాగి ఫలకాలుగా ప్రసిద్ధి చెందాయి. ఈ ప్రాచీన శాసనాలను తిరిగి తీసుకురావాలని భారత్? 2012 నుంచి అవిశ్రాంతంగా ప్రయత్నిస్తోంది. సుమారు 30 కిలోగ్రాముల బరువున్న ఈ 21 రాగి ఫలకాలు, చోళ సామ్రాజ్య అధికారిక రాజముద్రను కలిగిన ఒక భారీ కంచు ఉంగరంతో ఉంది. ఇది భారత సరిహద్దుల వెలుపల ఆ రాజవంశానికి సంబంధించిన అత్యంత కీలకమైన ఆధారాల్లో ఒకటిగా నిలుస్తుంది. ఈ గ్రంథాలు సంస్కృతం, తమిళం రెండింటిలోనూ ఉన్నాయి. ఇతర దేశాలు దొంగిలించిన వారసత్వ సంపదను తిరిగి పొందే విషయంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా సాధిస్తున్న విజయాలకి ఇది నిదర్శనంగా నిలిచింది. ఇదిలా ఉండగా భారత్, నెదర్లాండ్స్ దేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచుకున్నాయి. ఈ మేరకు ఆ దేశ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ, నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్ మధ్య చర్చల సందర్భంగా రక్షణ, కీలక ఖనిజాలు, ఇతర రంగాల్లో కలిపి ఇరు దేశాలు 17 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. చర్చల సందర్భంగా ఇరు దేశాల ప్రధానమంత్రులు పశ్చిమాసియాలో పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్లోబల్ ఎనర్జీ సరఫరా, వాణిజ్య నెట్‌వర్క్‌లకు ఆటంకాల వల్ల ఈ ప్రాంతం సహా ప్రపంచంపై పడే తీవ్ర ప్రభావాలపై సమాలోచనలు జరిపారు. హర్మూజ్ జలసంధి నుంచి నౌకాయాన స్వేచ్ఛ, అంతర్జాతీయ వాణిజ్య ప్రవాహం కొనసాగాలని మోదీ, జెట్టెన్ పిలుపునిచ్చారు. ఎలాంటి నియంత్రణ చర్యలనైనా వ్యతిరేకించాలని, ఆ దిశగా జరుగుతున్న ప్రయత్నాలకు తమ మద్దతును కొనసాగించాలని ఉమ్మడి ప్రకటనలో తెలిపారు. ఉక్రెయిన్‌లో తాజా పరిస్థితి, రష్యాతో కొనసాగుతున్న ఘర్షణ, ప్రాంతీయ భద్రతా పరిణామాల గురించి కూడా ఇరువురు నేతలు చర్చించారు. చర్చలు, దౌత్యం ద్వారా ఉక్రెయిన్‌లో శాశ్వతమైన శాంతిని సాధించే ప్రయత్నాలకు మద్దతు కొనసాగించాలని పేర్కొన్నారు. అటు నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో కలిసి ఆదివారం అఫ్సూయిట్‌డైక్ డ్యామ్‌ను ప్రధాని మోదీ సందర్శించారు.

# బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలే టార్గెట్

మెరుగైన వేతనం, బంగారు భవిష్యత్తునిచ్చే బ్లూ కాలర్, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం స్వస్థలాల నుంచి వలస వెళ్తున్న భారతీయ మహిళలు, ఫ్రెషర్స్ సంఖ్య గణనీయంగా పెరిగింది. 2025 జనవరి - ఏప్రిల్ నాటితో పోలిస్తే, 2026 జనవరి - ఏప్రిల్‌లో ఈ జాబ్స్ కోసం ఇతర నగరాలకు వలస వెళ్లిన మహిళలు, ఫ్రెషర్స్ సంఖ్య 31.4 శాతం మేర పెరిగింది. స్వస్థలాల్లో (స్థానికంగా) ఉద్యోగాల కోసం మహిళలు, ఫ్రెషర్స్ నుంచి వచ్చే దరఖాస్తుల సంఖ్యలో మాత్రం వృద్ధి రేటు 20.2 శాతమే ఉంది. అంటే స్వస్థలాల్లోని ఉద్యోగ ఖాళీల కంటే సుదూర నగరాల్లోని ఉద్యోగ ఖాళీలకే భారతీయ మహిళలు, ఫ్రెషర్స్ నుంచి ఎక్కువ జాబ్ అప్లికేషన్లు అందుతున్నాయి. ఈవివరాలతో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీ సంస్థ 'వర్క్ ఇండియా' ఒక అధ్యయన నివేదికను విడుదల చేసింది.




### నాడు 65 లక్షల దరఖాస్తులు - నేడు 86 లక్షల దరఖాస్తులు

వర్క్ ఇండియా ప్లాట్‌ఫామ్‌పై 2026 జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం 3.5 కోట్లకుపైగా దరఖాస్తులు వచ్చాయి. వాటి సమాచారం ఆధారంగానే ఈ నివేదికను రూపొందించింది. దీని ప్రకారం, స్వస్థలాలకు దూరంగా భారత్‌లోని వివిధ నగరాలలో ఉన్న బ్లూ కాలర్, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం 2025 జనవరి - ఏప్రిల్‌లో 65 లక్షల మందే అప్లై చేయగా, 2026 జనవరి - ఏప్రిల్‌లో ఏకంగా 86 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఈ లెక్కన దేశంలోని ఒక నగరం నుంచి మరొక నగరానికి వలస వెళ్లి పని చేసే కార్మికుల సంఖ్య అనేది, స్థానిక కార్మికుల సంఖ్య కంటే 1.5 రెట్లు వేగంగా పెరుగుతోంది.

### బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాలంటే?

బ్లూ కాలర్ ఉద్యోగం అంటే శారీరక శ్రమతో కూడినది. ఈ పనులను ఫ్యాక్టరీలు, నిర్మాణ రంగాలు, మైదానాల్లో చేస్తారు. గ్రే కాలర్ ఉద్యోగం అంటే వైట్ కాలర్, బ్లూ కాలర్ రంగాల కలయికతో కూడిన పని. ఆఫీసు పనులతో పాటు శారీరక శ్రమతోనే కూడిన జాబ్స్ ఇందులో భాగంగా ఉంటాయి.

### 'వర్క్ ఇండియా' నివేదికలోని కీలక అంశాలు

వర్క్ ఇండియా ప్లాట్‌ఫామ్‌లోని ప్రతీ నలుగురు ఉద్యోగులలో దాదాపు ఒకరు (24.1 శాతం) ఇప్పుడు(2026 జనవరి - ఏప్రిల్) తమ స్వస్థలం వెలుపల ఉద్యోగ అవకాశాల కోసం చురుగ్గా వెతుకుతున్నారు. ఏడాది క్రితం (2025 జనవరి - ఏప్రిల్) ఈ రకం ఉద్యోగార్థుల సంఖ్య 22.5 శాతమే ఉండేది. సుదూర ప్రాంతాలు, నగరాల్లో బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలు జరిగినా గతంలో మహిళలు చాలా తక్కువగా అప్లై చేసేవారు. పెద్దసంఖ్యలో పురుషులే దరఖాస్తులు సమర్పించేవారు. కానీ ఇప్పుడు సీన్ మారింది. మెరుగైన వేతనమిచ్చే అత్యుత్తమ బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల కోసం స్వస్థలాలను వదిలి వెళ్లేందుకు మహిళలు చొరవ చూపుతున్నారు. ఇది అత్యంత కీలక సానుకూల పరిణామం. ఈ పరిణామం బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగాల భర్తీలో లింగపరమైన అంతరాన్ని తగ్గించేందుకు దోహదం చేయనుంది.

ఉద్యోగాల మార్కెట్‌లో ఓవరాల్‌గా బ్లూ కాలర్ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకునే మొత్తం అభ్యర్థుల సంఖ్య 2026 జనవరి - ఏప్రిల్‌లో సగటున 22.7 శాతం మేర పెరిగింది. ఈ పెరుగుదలను సంఖ్యా పరంగా చూస్తే, స్వస్థలాలను వదిలేసి వేరే నగరాలకు వలస వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్న బ్లూ కాలర్ కార్మికుల సంఖ్య చాలా భారీగా ఉంటుంది.

స్వస్థలాలకు దూరంగా ఇతర ప్రాంతాలు, నగరాల్లోని ఉద్యోగాల కోసం అనుభవజ్ఞులైన ఉద్యోగులు సమర్పించే దరఖాస్తులు 5 శాతం పెరగగా, ఫ్రెషర్స్ దరఖాస్తుల సంఖ్య గణనీయంగా 11 శాతం పెరిగింది.

ఆఫీస్ వర్క్స్, సేల్స్, హెల్త్ కేర్ వంటి ఉద్యోగాల కోసం ఇతర నగరాలకు వలస వెళ్లడానికి సుముఖత వ్యక్తం చేసే బ్లూ కాలర్, గ్రే కాలర్ కార్మికుల సంఖ్య ఈ సంవత్సరం పెరిగింది. మెరుగైన వేతనాలు, మంచి పని వాతావరణం కోసమే కార్మికులు స్వస్థలాలను వదిలి వెళ్లేందుకూ సిద్ధపడుతున్నట్లు వర్క్ ఇండియా తెలిపింది. తయారీ, డెలివరీ, డ్రైవింగ్, ఆటోమొబైల్, గృహ కార్మికులు వంటి విభాగాల జాబ్స్ దూర ప్రాంతాల్లో ఉన్నా ఎక్కువ మంది దరఖాస్తులు సమర్పిస్తున్నారు. చాలా దశాబ్దాలుగా భారత ప్రజలు ఈ రకం ఉద్యోగాల కోసమే స్వస్థలాలను వదిలి, దేశంలోని వివిధ ప్రాంతాలకు వలస వెళుతున్నారు.

### టైర్-2 నగరాల్లోనూ అపార అవకాశాలు

భారత్‌లో ఉద్యోగ అవకాశాలు అనేవి సాంప్రదాయ మెట్రో నగరాలకు మించి విస్తరిస్తూనే ఉన్నాయని వర్క్ఇండియా నివేదిక తెలిపింది. అహ్మదాబాద్, జైపూర్, కోయంబత్తూర్, ఇండోర్, లఖ్‌నవూ వంటి నగరాల్లో నియామకాలు పెరుగుతున్నాయి. వేతన వ్యత్యాసాలు, పెరుగుతున్న ఇంటి ఖర్చులు, జీవన నాణ్యత వంటి అంశాలకు కార్మికులు ప్రాధాన్యత ఇస్తున్నారు. గతంలో మెట్రో నగరాల్లోనే ఎక్కువ జీతాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు టైర్-2 నగరాల్లోని పరిశ్రమలు, స్టార్టప్‌లు కూడా మెరుగైన, పోటీతత్వంతో కూడిన వేతనాలను ఇస్తున్నాయి. అందువల్లే ఇప్పుడు దేశంలోని టైర్-2 నగరాల్లోని సంస్థలకూ దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి.

### మహిళలు, ఫ్రెషర్స్ కూడా రెడీ

"గతంలో వలస అనగానే పురుషులే గుర్తుకొచ్చేవారు. కానీ ఇప్పుడు మహిళలు, ఫ్రెషర్స్ కూడా మెరుగైన జాబ్స్ కోసం వలస బాట పడుతున్నారు. గతంలో మెట్రో నగరాల్లోనే జాబ్ అవకాశాలు ఉండేవి. ఇప్పుడు టైర్ 2 నగరాల్లోనూ భారీ శాలరీలతో ఉద్యోగాలు దొరుకుతున్నాయి. ప్రత్యేకించి బ్లూ, గ్రే కాలర్ ఉద్యోగ విభాగాల్లో ఈ ట్రెండ్‌ను మేం గుర్తించాం. ఫ్రెషర్స్, మహిళలతో సహా లక్షలాది మంది భారతీయులు ఈ విభాగాల్లో తమ కెరీర్‌ను ఎంచుకుంటున్నారు" అని వర్క్ఇండియా సహ వ్యవస్థాపకుడు, సీఈఓ నీలేశ్ దుంగర్వాల్ తెలిపారు.

# బంగాల్‌లో చక్రం తిప్పిన ఆర్ఎస్ఎస్

బంగాల్ ఎన్నికల్లో బీజేపీ తొలిసారిగా అద్భుత విజయాన్ని సాధించింది. రాష్ట్రంలోని మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకుగానూ అనూహ్యంగా 207 చోట్ల గెలుపుబావుటా ఎగరేసింది. బంగాల్‌లో 2016 ఎన్నికల్లో 3 సీట్లు, 2021 ఎన్నికల్లో 77 సీట్లకు పరిమితమైన కమలదళం ఈసారి మాత్రం ఒంటరిగానే డబుల్ సెంచరీ కొట్టింది. ఈ సూపర్ బంపర్ రిజల్ట్ అంత ఆషామాషీగా రాలేదు. ఈ విజయంలో ఒక్క బీజేపీ శ్రమ మాత్రమే లేదు. ఆ పార్టీ మాతృ సంస్థ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)కు చెందిన సంఘ్ ప్రచారక్‌ల అలుపెరుగని గ్రౌండ్ వర్క్ కూడా ఉంది. ఏమాత్రం మీడియా పబ్లిసిటీని కోరుకోకుండా, అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు నుంచే ఆర్ఎస్ఎస్ చేసిన క్షేత్రస్థాయి పని వల్లే బంగాల్‌లో బీజేపీకి అధికార పీఠం దక్కింది. ఇంతకీ ఆర్ఎస్ఎస్ గ్రౌండ్ వర్క్ ఎలా చేసింది ? హిందూ ఓటర్లలోని ఏయే వర్గాలను ఏవిధంగా ఆకట్టుకుంది ? 2021 బంగాల్ ఎన్నికల ఫలితాల నుంచి బీజేపీ ఏం గ్రహించింది ? 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సీట్లు తగ్గడానికి, ఆర్ఎస్ఎస్‌తో సమన్వయ లోపం ఒక కారణమా ? ఈ కథనంలో తెలుసుకుందాం.

### పెద్దసంఖ్యలో ఆర్ఎస్ఎస్ శాఖల ఏర్పాటు

బంగాల్‌తో ఆర్ఎస్ఎస్ అనుబంధం చాలా పాతది. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ తొలి శాఖను కోల్‌కతాలో 1939లో ప్రారంభించారు. రాష్ట్రంలో 1977 నుంచి 2011 వరకు దాదాపు 34 ఏళ్ల పాటు కమ్యూనిస్ట్ ప్రభుత్వం బలంగా సాగింది. ఆ టైంలో ఆర్ఎస్ఎస్ బహిరంగంగా రాజకీయ ప్రభావం చూపలేకపోయింది. అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో విద్యా సంస్థలు, సేవా కార్యక్రమాలు, గిరిజన ప్రాంతాల్లో గిరిజన కళ్యాణ్ ఆశ్రమాల ద్వారా తన పునాదిని నిశ్శబ్దంగా విస్తరించుకుంటూ వచ్చింది. 2011లో కమ్యూనిస్ట్ పాలన అంతమై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధికారంలోకి వచ్చిన తర్వాత, బంగాల్‌లో ఆర్ఎస్ఎస్ శాఖల సంఖ్య విపరీతంగా పెరిగింది. ఇప్పుడు ఉత్తర, మధ్య, దక్షిణ బంగాల్ ప్రాంతాల్లో దాదాపు 4,500కుపైగా ఆర్ఎస్ఎస్ శాఖలు ఉన్నాయి. రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ శాఖ లేని జిల్లా కానీ, ప్రాంతం కానీ లేదు.

### 2021 ఎన్నికల ఫలితాలతో కనువిప్పు

2021 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర బీజేపీకి 200 సీట్ల లక్ష్యాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిర్దేశించారు. కానీ అప్పట్లో పార్టీ 77 సీట్లకు మించి గెలవలేకపోయింది. దీంతో కేవలం రాజకీయ ర్యాలీలు, పత్రికా సమావేశాలతో రాష్ట్ర అధికార పీఠాన్ని కైవసం చేసుకోలేమని బీజేపీ కేంద్ర నాయకత్వం గ్రహించి ఉండొచ్చు. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే, తొలుత ప్రజల విశ్వాసాన్ని గెల్చుకోవాలని కమలదళం తెలుసుకుంది. బంగాల్‌లోని మైనారిటీ ఓటు బ్యాంకు మొత్తం మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ వైపే ఉంది. ఇక ఇదే సమయంలో హిందూ వర్గంలోని ప్రధాన వర్గాల మద్దతును సైతం టీఎంసీ పొందుతోంది. బీజేపీ తనదైన శైలిలో కేవలం హిందూ ఓటుబ్యాంకుపైనే ఫోకస్ పెట్టింది. ఈ ప్రయత్నంలో కమలదళానికి ఆర్ఎస్ఎస్ సహాయ సహకారాలను అందించింది.

## జర్నలిస్టులకు పిల్లలకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

చదువుతున్న వారి పిల్లల పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకొనవచ్చునని మచ్చ రామలింగారెడ్డి అన్నారు పిల్లల పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని జర్నలిస్టు మిత్రులందరికీ గమనించాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు జర్నలిస్టు పిల్లలకు ఉచితంగా నోటు పుస్తకాలు కావాలని ఆసక్తి ఉన్నవారు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆసక్తి ఉన్న జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు వివరాలు అందజేయాలని మచ్చ రామలింగారెడ్డి అన్నారు

అనంత జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు సీనియర్ జర్నలిస్టులు డెస్క్ జర్నలిస్టులు చిన్న పత్రికలు, ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్లు, యూట్యూబ్ జర్నలిస్టులు , అన్ని వర్గాల వర్కింగ్ జర్నలిస్టులు వారి పిల్లలపేర్లను నమోదు చేసుకుని వచ్చునని అన్నారు

ఆసక్తి కలవారు మే నెల25తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వారి ఆధార్ కార్డు అక్రిడేషన్ కార్డు జిరాక్స్ మీడియా కార్డు జిరాక్స్ కాపీలతో కుటుంబ సభ్యుల వివరాలతోఅనంతపురం నగరంలోని అంకుశం పత్రిక కార్యాలయం నందు అందజేసి వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మచ్చా రామలింగారెడ్డి విజ్ఞప్తి చేశారు

రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రమే నోటు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుంది జర్నలిస్టు మిత్రులందరికీ సహకరించగలరు

**రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన అడ్రస్**

**మచ్చా రామలింగారెడ్డి**

**రాష్ట్ర అధ్యక్షులు ఎడిటర్ అంకుశం పత్రిక**

**98491521497386958666**

**షేక్షావలి ఆర్గనైజింగ్ సెక్రటరీ, సెల్ ఫోన్ నెంబర్ : 8919344584**

**వెంకట్ సెల్ ఫోన్ నెంబర్**

**7386918230జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ అనంతపురం**

## పర్యాటకం.. ఏపీ పురోగతి

-మొదటిపేజీ తరువాయి

అభివద్ధికి చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలతో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చాయి. రెండేళ్ల కాలంలో రూ. 20 వేల కోట్లకు పైగా పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. అలాగే 117 ఎంఓయూలు కుదుర్చుకోగా, వీటి ద్వారా 1,22,637 మందికి ఉపాధి లభించనుంది.రాష్ట్రాన్ని ఒక సమగ్ర పర్యాటక గ్రిడ్‌గా మారుస్తూ విశాఖ, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలలో 7 యాంకర్ హబ్‌లు, 25కు పైగా ప్రత్యేక సర్క్యూట్‌లను అభివద్ధి చేస్తున్నారు. కార్డెలియా సంస్థ ద్వారా విలాసవంతమైన క్రూయిజ్ ప్రయాణాలు, టైడా వద్ద లగ్జరీ టెంట్ సిటీలు, ఈజ్ మై ట్రిప్ సహకారంతో హెలీ టూరిజం, లక్స్ క్యారవాన్స్ ద్వారా క్యారవాన్ పర్యాటకం, అరకు లోయలు, లంబసింగి, గండికోట వంటి గ్రీన్ రిసార్టులు, కారవాన్ టూరిజం అభివద్ధికి చర్యలు తీసుకున్నారు. ఇక నదులపై తేలియాడే హౌస్ బోట్లను రాష్ట్ర పర్యాటకంలో ప్రవేశపెట్టారు. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రాంతాలలో దాదాపు 30 రకాల వినూత్న కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. తిరుమల, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, అంతర్వేది, సింహాచలం, రాయలసీమ ఆధ్యాత్మిక క్షేత్రాలను అనుసంధానిస్తూ భక్తులకు మెరుగైన రవాణా, వసతి సౌకర్యాలు కల్పించారు. మంత్రి దుర్గేష్ వివిధ దేశాల్లో పర్యటించి ఏపీ పర్యాటకం గురించి వివరించారు... ఏపీలోని టూరిజం అభివద్ధికి ఉన్న అంశాలను ప్రజెంట్ చేశారు. జర్మనీలో జరిగిన ఐటీబీ బెర్లిన్--2025 సదస్సులో పాల్గొని, వరల్డ్ మీడియా కాన్ఫరెన్స్ ద్వారా ఏపీలోని మడ అడవులు, సుదీర్ఘ సముద్ర తీరం, చారిత్రాత్మక కోటలు, బౌద్ధారామాల విశిష్టతను ప్రపంచానికి వివరించారు. వియత్నాం టూరిజం కాంక్లేవ్, సౌత్ ఏషియా లీడింగ్ ట్రావెల్ ఎగ్జిబిషన్,న్యూఢిల్లీ, ముంబయి, బెంగుళూరు, రాజస్థాన్, చెన్నై తదితర పలు వేదికలపై ఏపీ పర్యాటక విధివిధానాలను మంత్రి చాటి చెప్పారు.

## కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు!

కేరళలో సోమవారం వీడీ సతీశన్ సారథ్యంలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్-యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరేందుకు రంగంసిద్ధమైంది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో వీడీ సతీశన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ నుంచి 12 మంది, ఐయూఎంఎల్ నుంచి ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అయితే, భాగస్వామ్యపక్షాలతో ఇవాళ జరిగిన చర్చల్లో కేబినెట్ కూర్పుపై స్పష్టత వచ్చినట్లు కానున్న ముఖ్యమంత్రి సతీశన్ తెలిపారు. పార్టీ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితలా, మురళీధరన్, సన్నీ జోసెఫ్‌లు కేబినెట్‌లో చేరనున్నట్లు చెప్పారు. యూడీఎఫ్‌లో కీలక భాగస్వామి అయిన ఐయూఎంఎల్?కు 5 పోర్టుపోలియోలు దక్కాయి. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు సాదిక్ అలీ, వీడీ సతీశన్ కేబినెట్‌లో చేరనున్న ఐదుగురి పేర్లను ప్రకటించారు. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా, షానిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని కూడా యూడీఎఫ్ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ సహా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. వీరితో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ హాజరయ్యే అవకాశం ఉంది.

## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి..

మాస్కో: భారీ సంఖ్యలోని డ్రోన్లతో రష్యాపై ఉక్రెయిన్ దాడి చేసింది. భారతీయ కార్మికుడితో సహా నలుగురు మరణించారు. మరో ముగ్గురు భారతీయ కార్మికులు, మరి కొందరు గాయపడ్డారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది. దాడి జరిగిన ప్రదేశాన్ని అధికారులు సందర్శించారని, గాయపడిన కార్మికులను ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపింది. 'ప్రాణనష్టం పట్ల రాయబార కార్యాలయం సంతాపం వ్యక్తం చేస్తోంది. భారతీయ కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి కంపెనీ యాజమాన్యం, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది' అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది.

కాగా, ఆదివారం తెల్లవారుజామున రష్యాపై భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు ఉక్రెయిన్ పాల్పడింది. రష్యా రాజధాని మాస్కోలోని కొన్ని ప్రాంతాలు, సమీప ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి. 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 1,000కు పైగా ఉక్రేనియన్ డ్రోన్‌లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

మరోవైపు రాజధాని వైపు దూసుకొచ్చిన సుమారు 81 డ్రోన్‌లను వాయు రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని మాస్కో మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. ఈ దాడుల వల్ల పలు ప్రాంతాల్లోని నివాస భవనాలు, మౌలిక సదుపాయాలకు నష్టం వాటిల్లినట్లు చెప్పారు. నలుగురు మరణించారని, వీరిలో ముగ్గురు మాస్కో ప్రాంతానికి చెందినవారని అధికారులు తెలిపారు. ఉక్రెయిన్ సరిహద్దు సమీపంలోని బెల్గోరోడ్ ప్రాంతంలో మరో మరణం నమోదైనట్లు వెల్లడించారు.

## మోదీజీ.. నీట్ పేపర్ లీకేజీపై సమాధానం చెప్పండి

నీట్ పేపర్ లీకేజీ విషయంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రధాని మోదీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని సూచించారు. ఎక్స్ వేదికగా ఆదివారం ఈ అంశంపై రాహుల్ మరోసారి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. మోదీ మౌనంగా ఉండటాన్ని ప్రశ్నించారు. గతంలో కూడా పేపర్ లీకైన తర్వాత కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రాహుల్ ప్రశ్నించారు. "నీట్ 2024 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి మాత్రం రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ జరిగింది. ఒక కమిటీ ఏర్పడింది. నీట్ 2026 : పేపర్ లీకైంది. పరీక్ష రద్దైంది. మంత్రి ఇప్పటికీ రాజీనామా చేయలేదు. ఎప్పట్లాగే సీబీఐ విచారణ జరుపుతోంది. ఇంకో కమిటీ ఏర్పాటైంది. మోదీజీ.. దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి జవాబివ్వండి. వరుసగా పేపర్ లీకేజీలు ఎందుకు జరుగుతున్నాయి..? పరీక్షపై చర్చలో మీరు ఇంకా ఎందుకు మౌనంగా ఉన్నారు..? వరుసగా పేపర్ లీకవుతున్నా సంబంధిత

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మండిపడ్డ సీపీఐ

– రాప్తాడులో వినూత్న నిరసన

**రాప్తాడు అంకుశం న్యూస్ మే 17:** నిరంతరం పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ రాప్తాడు మండల సీపీఐ మండల కార్యదర్శి ఆర్.రవీంద్ర ఆధ్వర్యంలో ఆదివారం సిపిఐ నాయకులు ప్రజలు, వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు కారణమవుతున్న ప్రభుత్వాల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ద్విచక్ర వాహనాలను రోడ్డుపై తోసుకుంటూ (నెట్టుకుంటూ) వెళ్ళి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథి సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రామకృష్ణ మాట్లాడుతూ అధికారం చేపట్టకముందు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచేదే లేదంటూ గొప్పలు చెప్పిన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, అధికారం దక్కించుకున్నాక ప్రజలపై భారాలు మోపడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. అంతర్జాతీయంగా ఇరాన్ -- అమెరికా యుద్ధ వాతావరణాన్ని సాకుగా చూపుతూ ఇటీవల కాలంలోనే వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను ఏకంగా రూ. 1,000 పెంచి సామాన్యుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి, పరోక్షంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి ప్రజలు బతకడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.




**రాష్ట్ర ప్రభుత్వ పన్నుల బాదుడు..**

కేంద్ర ప్రభుత్వమే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై అత్యధికంగా సెస్ (శిస్తు) విధిస్తూ ప్రజలను దోచుకుంటోందని వారు ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పోటీపడి మరీ ప్రజలపై పన్నుల భారం మోపుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రజా వ్యతిరేక విధానాలను వీడనాడాలని, తక్షణమే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్, రూరల్ మండల కార్యదర్శి నరేష్, సహాయ కార్యదర్శులు చలపతి, దుర్గాప్రసాద్, ఏఐవైఎఫ్ ప్రసాద్, ధనుంజయ, శాఖ కార్యదర్శులు ప్రసాద్, సంజీవులు, పెద్దన్న, రఫీ, కుళ్లాయప్ప, రసూల్, సహాయ కార్యదర్శులు చౌడప్ప, రెడ్డప్ప, నరేంద్ర, వెంకటేష్, చందు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో విద్యా సంస్థల బస్సుల ప్రత్యేక తనిఖీలు




**అంకుశం న్యూస్ పుట్టపర్తి మే 17:** విద్యార్థుల భద్రతే ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బస్సుల ప్రత్యేక తనిఖీలు ముమ్మరంగా సాగుతున్నాయి. రవాణా కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 5 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రోజువారీ తనిఖీలు నిర్వహిస్తున్నారు.జిల్లాలో మొత్తం 596 విద్యా సంస్థల బస్సులు నమోదు కాగా, శనివారం నాటికి సాధించిన పురోగతి వివరాలు కింది విధంగా ఉన్నాయి. ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు: 05
తనిఖీ చేసిన విద్యా సంస్థలు: 85
తనిఖీ చేసిన బస్సులు: 244
షోకాజ్ నోటీసులు జారీ చేసిన బస్సులు: 71,ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, డ్రైవర్ లైసెన్స్ వంటి పత్రాలలో లోపాలు, అలాగే స్పీడ్ గవర్నర్లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు, అగ్నిమాపక సిలిండర్లు, ప్రథమ చికిత్స కిట్లు లేని 71 బస్సులకు ఇప్పటికే షోకాజ్ నోటీసులు జారీ చేశారు. యాజమాన్యాలు నిర్ణీత గడువులోగా లోపాలను సరిదిద్ది, సంబంధిత పత్రాలను రవాణా శాఖ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే మోటారు వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల బస్సులను కవర్ చేసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని జిల్లా రవాణా అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి







**అంకుశం న్యూస్ అనంతపురం, మే 17 :** విద్యే సమాజ అభివృద్ధికి బలమైన ఆయుధమని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌళి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్.సవిత పేర్కొన్నారు. ఆదివారం అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో కురుబ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కురుబ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంత్రి సవిత చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా సవితమ్మమంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయ సంఘాలు, విద్యా సంఘాలు ఐక్యతతో ముందుకు రావడం సంతోషకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. "ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్ వంటి ఉన్నత లక్ష్యాలను సాధించే సత్తా మన పిల్లల్లో ఉంది" అని మంత్రి సవిత అన్నారు. పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మరింత కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు.

అనంతరం SRR చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలల్లో మెరిట్ సాధించిన 12 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 50 వేల చొప్పున ప్రోత్సాహక నగదును మంత్రి అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో 580కు పైగా మార్కులు సాధించిన పదో తరగతి నలుగురు విద్యార్థులకు రూ. 25 వేల చొప్పున నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా 508 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 500 చొప్పున ప్రోత్సాహకాలు అందించారు. ఈ రోజు ప్రతిభా అవార్డులు అందుకుంటున్న విద్యార్థులే రేపటి సమాజానికి ఆదర్శంగా నిలవాలి. ఉన్నత స్థానాలకు చేరుకుని తమ తల్లిదండ్రులు, గురువులు, సమాజానికి గర్వకారణంగా మారాలి" అని మంత్రి సవిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు, వివిధ విద్యా సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్య సాయి వాటర్ సప్లై కార్మికుల సమ్మె 13 రోజుకు చేరింది..

**.అంకుశం న్యూస్ ధర్మవరం మే 17:** ధర్మవరం ఎర్రగుంట పంపు హౌస్ నందు సత్యసాయి కార్మికులు చేపడుతున్న సమ్మె 13వ రోజుకు చేరుకోవడం జరిగింది. ఈరోజు సమ్మెలో భాగంగా కార్మికులందరూ నోటికి రిబ్బన్ కట్టుకొని మౌన పోరాటం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది . గత ఐదు నెలలుగా వేతనాలు రాక కార్మికులు చాలా ఇబ్బందిపడుతూ దయనీయ పరిస్థితుల్లోకి వెళ్లడం జరిగింది ఇప్పటికైనా ప్రభుత్వం మరియు అధికారులు తక్షణమే స్పందించి కార్మికులకు ఐదు నెలల వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ఈరోజు ఎర్రగుంట పంప్ హౌస్ నందు నిరసన కార్యక్రమంలో భాగంగా ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుల కొండారెడ్డి గారు . మరియు సత్య సాయి వాటర్ సప్లై యూనియన్ నాయకులు, చింతకాయల నరేష్, ఈశ్వరయ్య,నారాయణ కుమార్ రెడ్డి, రామాంజి,రియాజ్ భాషా, మస్తాన్, గణేష్, రమణ నాయక్, ధనుంజయ, శివ,ప్రభు,రాజేంద్ర రెడ్డి, శివ,శీన, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది..



## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**అంకుశం న్యూస్ అనంతపురం, మే 17 :** అనంతపురం జిల్లాఅనంతపురం నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో ఆదివారం తాలిం ఎ హునర్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు 855 మంది విద్యార్థులు గాను, మొత్తం 737 మంది (86. 2శాతం)పరీక్షకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించారు. విద్యార్థుల కొరకు ఏర్పాటు చేసిన వసతుల గురించి జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జి.రాంసుబ్బారెడ్డితో జిల్లా కలెక్టర్ చర్చించారు. అలాగే పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కావలసిన వసతుల గురించి తెలుసుకుని వసతులు చూసి చాలా సంతృప్తి చెందారు. ఈ టాలెంట్ టెస్ట్ పరీక్ష గురించి డిఎండబ్ల్యుఓ ద్వారా తెలుసుకొని విద్యార్థులకు మంచి భవిష్యత్తు గురించి ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ పి.గౌస్మోదిన్, షేక్ రహీమ్ హుసేన్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ జగన్నాధరావు, సిబ్బంది పాల్గొన్నారు.





## కేరళ కొత్త మంత్రివర్గం ఖరారు!

కేరళలో సోమవారం వీడీ సతీశన్ సారథ్యంలో యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్-యూడీఎఫ్ ప్రభుత్వం కొలువుదీరేందుకు రంగంసిద్ధమైంది. తిరువనంతపురంలోని సెంట్రల్ స్టేడియంలో జరిగే కార్యక్రమంలో వీడీ సతీశన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాంగ్రెస్ నుంచి 12 మంది, ఐయూఎంఎల్ నుంచి ఐదుగురు మంత్రులుగా ప్రమాణం చేయనున్నారు. అయితే, భాగస్వామ్యపక్షాలతో ఇవాళ జరిగిన చర్చల్లో కేబినెట్ కూర్పుపై స్పష్టత వచ్చినట్లు కానున్న ముఖ్యమంత్రి సతీశన్ తెలిపారు. పార్టీ సీనియర్ నేతలు రమేశ్ చెన్నితలా, మురళీధరన్, సన్నీ జోసెఫ్‌లు కేబినెట్‌లో చేరనున్నట్లు చెప్పారు. యూడీఎఫ్‌లో కీలక భాగస్వామి అయిన ఐయూఎంఎల్?కు 5 పోర్టుపోలియోలు దక్కాయి. ఈ మేరకు ఆ పార్టీ అధ్యక్షుడు సాదిక్ అలీ, వీడీ సతీశన్ కేబినెట్‌లో చేరనున్న ఐదుగురి పేర్లను ప్రకటించారు. సీనియర్ శాసనసభ్యుడు తిరువంచూర్ రాధాకృష్ణన్‌ను అసెంబ్లీ స్పీకర్‌గా, షానిమోల్ ఉస్మాన్‌ను డిప్యూటీ స్పీకర్‌గా నియమించాలని కూడా యూడీఎఫ్ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ సహా కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నేతలు హాజరుకానున్నారు. వీరితో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, హిమాచల్‌ప్రదేశ్ సీఎం సుఖ్విందర్ సింగ్ హాజరయ్యే అవకాశం ఉంది.

## రష్యాపై భారీ డ్రోన్లతో ఉక్రెయిన్ దాడి..

మాస్కో: భారీ సంఖ్యలోని డ్రోన్లతో రష్యాపై ఉక్రెయిన్ దాడి చేసింది. భారతీయ కార్మికుడితో సహా నలుగురు మరణించారు. మరో ముగ్గురు భారతీయ కార్మికులు, మరి కొందరు గాయపడ్డారు. రష్యాలోని భారత రాయబార కార్యాలయం ఈ విషయాన్ని ధృవీకరించింది. దాడి జరిగిన ప్రదేశాన్ని అధికారులు సందర్శించారని, గాయపడిన కార్మికులను ఆసుపత్రిలో పరామర్శించినట్లు తెలిపింది. 'ప్రాణనష్టం పట్ల రాయబార కార్యాలయం సంతాపం వ్యక్తం చేస్తోంది. భారతీయ కార్మికులకు అవసరమైన సహాయం అందించడానికి కంపెనీ యాజమాన్యం, స్థానిక అధికారులతో కలిసి పనిచేస్తోంది' అని భారత రాయబార కార్యాలయం ఎక్స్ పోస్ట్‌లో పేర్కొంది.

కాగా, ఆదివారం తెల్లవారుజామున రష్యాపై భారీ స్థాయిలో డ్రోన్ దాడులకు ఉక్రెయిన్ పాల్పడింది. రష్యా రాజధాని మాస్కోలోని కొన్ని ప్రాంతాలు, సమీప ప్రాంతాల్లో పేలుళ్లు సంభవించాయి. 24 గంటల వ్యవధిలో దేశవ్యాప్తంగా 1,000కు పైగా ఉక్రేనియన్ డ్రోన్‌లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## ధర్మవరం-నాందేడ్ వీక్లీ రెగ్యులర్ ఎక్స్ప్రెస్ రైలును ప్రారంభించిన హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి.

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 17:** ధర్మవరం నుండి నాందేడ్ వీక్లీ రెగ్యులర్ ఎక్స్ప్రెస్ రైలును హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నాందేడ్ ఎక్స్ప్రెస్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైల్వే వ్యవస్థ మరింత బలోపేతమయిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి ఆదివారం ధర్మవరంలో ఉదయం 5 గంటల 25 కు బయలుదేరి సోమవారం ఉదయం 8 గంటలకు నాందేడ్ చేరుకుంటుందని తెలిపారు. అదేవిధంగా తిరుగు ప్రయాణంలో శుక్రవారం సాయంత్రం 445 కు నాందేడులో బయలుదేరి శనివారం సాయంత్రం ఏడున్నర గంటలకు ధర్మవరం స్టేషన్కు చేరుకుంటుందని తెలిపారు. గతంలో ప్రత్యేక రైలుగా నడుస్తున్న ఈ నాందేడ్ ఎక్స్ప్రెస్ రైలును రెగ్యులర్ వీక్లీ రైలుగా మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవకు విజ్ఞప్తి చేయగా వారు తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించడం పట్ల వారు ఇరువురికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రైలు నడపడం వలన కదిరి, మదనపల్లి రోడ్ (సిటీఎం) తిరుపతి , రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు,విజయవాడ, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ ,బాసర, నాందేడ్ వెళ్లే ప్రయాణిలకు పూర్తిస్థాయిలో ప్రయాణ వెసలు పాటు కలుగుతుందని తెలిపారు. ఈ రైలులో 22 ఎల్ హెచ్ బి కోర్టులతో నడుస్తుందని తెలిపారు.కావున ప్రయాణికులు పూర్తిస్థాయిలో ఈ ప్రయాణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## డీజిల్, పెట్రోల్ ధరల పెంపును నిరసిస్తూ సోమవారం నియోజకవర్గ కేంద్రం మడకశిర లో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వైకాపా సమాన్వయకర్త ఈరల క్కప్ప తెలిపారు.



**అంకుశం న్యూస్. మే.17. మడకశిర:** ద్రవ్యోల్బణం ధరల పెంపు కారణంగా పరోక్షంగా సామాన్లపై మోయలేని భారం పడుతున్న నేప థ్యంలో వైకాపా అధినేత, రాష్ట్రమాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేర నిరసన కార్యక్రమం చేపడుతున్నా మని చెప్పారు. ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ సర్కిల్ వద్దకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

## విజయ్ భాస్కర్ అనుమా నాస్పద మృతి ఘటనపై సిటింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని దళిత మేధావులు డిమాండ్



**అంకుశం న్యూస్. మే.17. మడకశిర:** చేశారు.ఆదివారం దళిత మేధావులు దళిత హక్కుల పోరాటం సమితి కార్యాలయంలోఅధ్యక్షుడు హనుమంతు అధ్యక్షతన విజయ భాస్కర్ మృతికి సంబంధించిన విషయంపై రౌండ్ సమావేశం ఏర్పాటుచేసుకున్నారు. గత నెల 22వ తేదీన జరిగి న ఈ ఘటనలో విజయ్ భాస్కర్ అదే గ్రామంలోని మహిళతో వివాహేతర సంబంధం కారణం ఉందన్న అనుమానంతో మహిళ తరపు బంధువులే హత్య చేసి ఉండవచ్చని కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసిన ప్పటికీ న్యాయం జరగలే దనిఆరోపించారు. సమావేశంలో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలను,అన్యాయాలను కూటమి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదనిఆరోపించారు. దళిత కుటుంబం ఓట్లతో కేవలం ఎన్నికల సమయంలో 18 రోజుల వ్యవధిలో ఈ ప్రాంతం వచ్చిన వ్యక్తికి ఓట్లు వేసి గెలిపిస్తే మృతి చెందిన వ్యక్తి దళితుడైన ప్పటికీ న్యాయం జరకపోవ డంఏమిటనిప్రశ్నించారు. మడకశిరలో దళిత ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఉన్నప్పటికీ ఈ ఘటనపై స్పష్టంగా స్పందించడం లేదని విమర్శించారు. గతంలో దళితులపై జరిగిన ఘటనలపై తీవ్రంగా మాట్లాడిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఇప్పుడు ఎందుకు మౌనం పాటిస్తు న్నారని ప్రశ్నించారు.విజయ్ భాస్కర్ మృతి కేసుపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో యావత్తు దళిత సంఘాలు ఆధ్వర్యంలో దళితులు మడకశిర లో న్యాయ పోరాట నిరసనన కవాతు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# అనంతలో 18వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

– : సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ నిర్వహణ..

– : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, మే 17 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలోని కలెక్టరేట్లో ఈ నెల 18వ తారీఖున ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.ప్రశీజ.అఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్లైన్ నంబర్ 1100" అనే బ్యానర్ను ఏర్పాటు చేయాలన్నారు.



ఈనెల 18వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :

ఈనెల 18వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9:00 నుండి నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. వడగాలుల అంచనా మరియు ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా, మరియు ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు మరియు మహిళలు సుదూర గ్రామాలు మరియు మండలాల నుండి వస్తున్నందున, ప్రజా భద్రత దృష్ట్యా మరియు వడదెబ్బను నివారించడానికి, సోమవారం ఉదయం 9:00 నుండి పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ డేను నిర్వహించడం జరుగుతుందన్నారు.లి

– ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం ఉదయం 9:00 నుండి పూర్తి అయ్యే వరకు డివిజన్, మండల మరియు ఎస్.జి.ఎస్.డబ్ల్యూ స్థాయిలలో పి.జి.ఆర్.ఎస్. గ్రీవెన్స్ డేను నిర్వహించాలని ఆర్.డి.ఓలు, తహసీల్దార్లు మరియు పి.డి.ఓలకు సూచించడమైనది.

# పచ్చదనంతో కళకళలాడుతున్న తిరు గిరులు







– అరణ్య సంపద పరిరక్షణలో టీటీడీ అటవీ శాఖ దేశంలోనే అగ్రగామి

– స్థానిక వృక్ష సంపద పునరుద్ధరణకు విస్తృత చర్యలు

**అంకుశం న్యూస్ తిరుమల మే 17:** తిరుమల తిరుపతి దేవస్థానముల అటవీ శాఖ 1980 సంవత్సరం నుండి శేషాచల అరణ్య సంపదను పరిరక్షిస్తూ, పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ, కోట్లాది మంది భక్తుల ఆధ్యాత్మిక అవసరాలకు అనుగుణంగా సేవలు అందిస్తోంది. తూర్పు కనుమల్లో విస్తరించిన పవిత్ర శేషాచల పర్వత శ్రేణుల్లోని అరణ్య ప్రాంతాలను సంరక్షిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణలో కీలక పాత్రను పోషిస్తోంది. టీటీడీ అటవీ విభాగ పరిధిలో మొత్తం 2719 హెక్టార్ల విస్తీర్ణంలో అరణ్య ప్రాంతం ఉండగా, తాజా ఇండియా స్టేట్ ఆఫ్ ఫారెస్ట్ నివేదిక (×ూఖీ=) ప్రకారం 89.40 శాతం మేర అటవీ ప్రాంతం నమోదు కావడం విశేషం. ఇది దేశంలోనే అత్యుత్తమైన స్థానంలో టీటీడీని నిలిపింది. సుమారు 2431 హెక్టార్లలో అటవీ ప్రాంతాలు ఉన్నాయి. ఇవి కార్బన్ నిల్వలు, వాతావరణ నియంత్రణ, జీవ వైవిధ్య సంరక్షణకు ముఖ్యంగా దోహదపడుతున్నాయి.

**వివిధ అటవీ సిబ్బంది విధులు:**

టీటీడీ అటవీ విభాగాన్ని డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. తిరుమలలో రెండు, తిరుపతిలో రెండు చొప్పున మొత్తం నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లు ఉన్నాయి. ప్రతి రేంజ్‌ను ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పర్యవేక్షిస్తున్నారు. ఫీల్డ్ స్థాయిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది సమన్వయంతో అటవీ పరిరక్షణ చేపడుతున్నారు.

**అటవీ సంరక్షణ చర్యలు:**

అటవీ సంపద సంరక్షణలో భాగంగా 24 గంటల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పహారా నిర్వహిస్తూ అక్రమ చెట్ల నరికివేత, వేట చర్యలను అరికడుతున్నాయి. అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రత్యేక ఫైర్ లైన్లు నిర్వహించడంతో పాటు శిక్షణ పొందిన బృందాలు వేగంగా స్పందించి 100 శాతం వరకు అగ్నిమాపక చర్యలు చేపడుతున్నాయి. ప్రతి సంవత్సరం 26.5 లక్షల చదరపు మీటర్ల మేర ఫైర్ లైన్లు నిర్వహిస్తున్నారు.

**576 హెక్టార్లలో స్వదేశీ మొక్కల పెంపకం:**

జీవ వైవిధ్య పరిరక్షణలో భాగంగా విదేశీ జాతికి చెందిన అకేషియా చెట్ల స్థానంలో స్థానిక వృక్ష సంపదను పునరుద్ధరించే కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టింది. ఈ మేరకు 576 హెక్టార్లలో స్థానిక జాతులైన రావి, మర్రి, జువ్వి, మేడి, సంపంగి, మామిడి, గంధం, ఎర్రచందనం, ఉసిరి, నేరేడు వంటి మొక్కలను దశలవారీగా నాటుతున్నారు. ఇప్పటివరకు 22 హెక్టార్లలో పనులు పూర్తయ్యాయి.

**ప్రత్యేక నర్సరీల ద్వారా నాణ్యమైన మొక్కల సరఫరా:**


టీటీడీ పరిధిలోని నాలుగు ఫారెస్ట్ రేంజ్‌లలో ప్రత్యేక నర్సరీలను నిర్వహిస్తూ స్థానిక జాతుల మొక్కలు, అలంకార మొక్కలు, ఔషధ మొక్కలను పెంచుతున్నారు. అటవీ పునరుద్ధరణ కార్యక్రమాలకు అవసరమైన నాణ్యమైన మొక్కలను ఈ నర్సరీల ద్వారా సరఫరా చేస్తున్నారు.

పవిత్ర అరణ్య సంపదను సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు ప్రకృతి వారసత్వాన్ని అందించడం టీటీడీ అటవీ విభాగం ప్రధాన లక్ష్యంగా పని చేస్తోంది.

# అమరావతి అభివృద్ధి పనుల అభివృద్ధిని అడ్డుకోవద్దు

– ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ హితవు

**అంకుశం ప్రతినిధి విజయవాడ ,మే 17 :** రాజధాని అమరావతి ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై అసత్య ప్రచారం చేసి అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని ప్రముఖ సామాజికవేత్త ఆకుల శ్రీనివాస్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బకింగ్ హామ్ కెనాల్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంలో కొంతమంది చేస్తున్న అసత్య ప్రచారం, ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) స్పష్టం చేసినా, కొంతమంది పనిగట్టుకుని అసత్యాలకు ప్రచారం చేస్తుండటం విచారకరమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో అమరావతి అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వాటిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ రాజధానికి తరలివచ్చే వివిధ సంస్థలను అయోమయానికి గురి చేయడం తగదని ఆయన హితవు పలికారు. స్వార్థ ప్రయోజనాలను పక్కనపెట్టి అమరావతి అభివృద్ధి పనులకు సహకరించాలని ఆయన కోరారు. బకింగ్‌హామ్ కెనాల్ వంతెన నిర్మాణ పనులు అంతర్జాతీయ ఇంజనీరింగ్ ప్రమాణాలు మరియు నాణ్యతా నియమావళి ప్రకారమే కొనసాగుతున్నాయని అధికారులు స్పష్టం చేయడానికి గుర్తించాలని కోరారు. వంతెన నిర్మాణ ప్రక్రియలో భాగంగా కనిపించిన కొన్ని సాంకేతిక సర్దుబాట్లను తప్పుగా అర్థం చేసుకుని అసత్య ప్రచారం జరుగుతోందని ఏడీసీఎల్ పేర్కొందనీ, నిర్మాణ పనుల్లో ఎటువంటి సాంకేతిక లోపాలు లేవని, ప్రజలు అపోహలకు లోనుకావద్దని కోరిందని ఆకుల శ్రీనివాస్ వివరించారు. అసలు వాస్తవంగా పెద్ద స్టీల్ వంతెనల నిర్మాణంలో భారీ గడ్డర్లను అమర్చేందుకు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం మరియు అత్యాధునిక పద్ధతులు ఉపయోగించడం సాధారణ ప్రక్రియగా పేర్కొన్నారు.వంతెన గడ్డర్లను బేరింగులపై మిల్లీమీటర్ల స్థాయిలో ఖచ్చితత్వంతో అమర్చాల్సి ఉంటుందనీ, దీనికోసం పలు దశల్లో తనిఖీలు, సర్దుబాట్లు చేయడం సహజమనీ అధికారులు పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. సాధారణ ఇంజనీరింగ్ సర్దుబాట్లలో భాగంగా అమరిక సమయంలో స్వల్ప అలైన్‌మెంట్ మార్పులు కనిపిస్తే, జాయింట్లను విడదీసి మళ్లీ సరిచేయడం ప్రపంచవ్యాప్తంగా అనుసరించే సాధారణ ఇంజనీరింగ్ ప్రక్రియేనని గుర్తించాలని హితోపలికారు. దీనిని నిర్మాణ వైఫల్యంగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. వంతెన నిర్మాణం పూర్తిగా సురక్షితంగా కొనసాగుతోందని, ఎలాంటి ప్రమాద సూచనలు లేదా నిర్మాణ లోపాలు లేవనీ,నాణ్యత నియంత్రణ నిపుణుల పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయని ఏడీసీఎల్ చేసిన ప్రకటనలను గమనంలోకి తీసుకొని ఇకనైనా అసత్య ప్రచారాలకు తెరదించాలని ఆకుల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.





## జన గణన గురించి అవగాహన

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 17:** కేంద్రం అమలు చేస్తున్న జనగణన కార్యక్రమం పై ధర్మవరం రూరల్ ప్రాంతంలో జన గణన సెన్సస్ సర్వేసహాయకులు జి. రామాంజనేయులు ధర్మవరం రూరల్ ప్రాంతంలో పలు గ్రామాలలో అవగాహన నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ జన గణన కార్యక్రమం ద్వారా అన్ని వివరాలు వెల్లడి కాగలవు అన్నారు.ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం లో ఈ కార్యక్రమం జరిపారు.



## చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం..

– పైడి లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు..లి

– ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు..



**అంకుశం ప్రతినిధిఏలూరు, మే 17:–** ఏలూరులో ఎండతీవ్రత రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఎమ్మెల్యే బడేటి చంటి, జోనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఆదివారం 15 వ డివిజన్ చిరంజీవి బస్టాండ్ వద్ద జనసేన పార్టీ 15 వ డివిజన్ ఇంచార్జి పైడి లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు హాజరై వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చదివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఏలూరులో ఎండ తీవ్రత రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ సంవత్సరం అధిక శాతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. చిరంజీవి బస్టాండ్ ఈ ప్రాంతం నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రాంతం. వేలాదిమంది ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. ఎండలు ప్రారంభమౌతుండటంతో సాధారణ జీవనం దెబ్బ తింటుంది. బయటకు వెళ్ళాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రజలు జంకే పరిస్థితి నెలకొంది. ఈ పరిణామం గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే కూలీలు వృద్ధులు చిన్నారులపై మరింత ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఈరోజు పైడి లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.. ఏలూరులోని ప్రధాన కూడళ్ళ వద్ద ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. పాదచారుల దాహార్తిని తీర్చడం కోసం ఈరోజు చలివేంద్రం ఏర్పాటు చేసిన పైడి లక్ష్మణరావు గారికి, ఇతర కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు కూడా కొన్ని జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. మధ్యాహ్నం 12:00 గం. ల నుండి 4:00 గంటల మధ్య బయటకు వెళ్ళడం నివారించాలి. తగినంత నీరు త్రాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం వంటి జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. మొత్తం మీద ఎండల తీవ్రతను ఎదుర్కోవడంలో కూటమి ప్రభుత్వానికి ప్రజలు కలిసి పనిచేస్తేనే సమస్యను సమర్థవంతంగా అధిగమించగలం అని వారు పేర్కొన్నారు. అనంతరం శనివారపు పేట గాలిగోపురం వద్ద వాసా సాయి గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో రస్నా, లస్సి పంపిణి చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,నగర జనసేన అధ్యక్షుడు వీరంకిపండు, నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణి, చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జనసేన నగర గౌరవ అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జనసేన నాయకులు బోండా రాము నాయుడు, సరిది రాజేష్, బెజవాడ నాగభూషణం, వల్లూరి రమేష్, కూనిశెట్టి మురళికృష్ణ, జనపరెడ్డి తేజ ప్రవీణ్, గొడవర్తి నవీన్, టిడిపి డివిజన్ ఇంచార్జి కోన మాణిక్యం, కో ఇంచార్జి కంచరపు దేవేంద్ర, నాయకులు ఆవుల చంద్రం, కోమూరి వెంకటేశ్వరరావు మరియు వివిధ హోదాల్లో ఉన్న జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో18 న కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

అర్జీల పరిష్కార సమాచారం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు ఫోన్ చేసి సంప్రదించవచ్చు

జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, మే 17:** ఈ నెల 18న సోమవారం ఉదయం శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా meekosam.ap.gov.in లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు. అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 17:** ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి యూసుఫ్ తమ మిత్రుడు ఏ. వేణు, సోదరి పుట్టినరోజు సందర్భంగా ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేసారు. తన సోదరి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమం లో ఇంకాఏ. వేణు, బాబ్జి గోపాల్, కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వీట్లు కేక్ పంచిపెట్టారు.దాతలకు ఆశ్రమం నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేసారు

## జన గణన గురించి అవగాహన

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 17:** కేంద్రం అమలు చేస్తున్న జనగణన కార్యక్రమం పై ధర్మవరం రూరల్ ప్రాంతంలో జన గణన సెన్సస్ సర్వేసహాయకులు జి. రామాంజనేయులు ధర్మవరం రూరల్ ప్రాంతంలో పలు గ్రామాలలో అవగాహన నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ జన గణన కార్యక్రమం ద్వారా అన్ని వివరాలు వెల్లడి కాగలవు అన్నారు.ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం లో ఈ కార్యక్రమం జరిపారు.

